# తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

12 జూన్ 2024

సంపుటి : 02

సంచిక : 9

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నేటినుంచి స్కూళ్ల ప్రారంభం

- అమ్మ ఆదర్శ పాఠశాలలతో ఉత్తమ విద్య
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

తరంగాలు-భద్రాద్రి కొత్తగూడెం,

పేద పిల్లలకు మంచి విద్య అందించే లక్ష్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలలు పనిచేస్తాయని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన పాఠశాలల పునఃప్రారంభం సహా పలు అంశాలపై -మిగతా 2 లో

## విద్యుత్ కొనుగోళ్ల దర్యాప్తు

- కెసిఆర్‌కు నోటీసులు జారీ



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. యాదాద్రి విద్యుత్కేంద్రం నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ కరెంటు -మిగతా 2 లో

# నేడు చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక





- మోడీతో పాటు అమిత్ షా పర్యటనా ఖరారు
- మోడీ రాకతో భారీగా బందోబస్తు ఏర్పాటు
- పలువు ఎన్‌డిఎ పాలిత సిఎంల రాక
- తెలంగాణ సిఎం రేవంత్‌కు ఆహ్వానం లేనట్లే

తరంగాలు-అమరావతి,

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఈనెల 12న కేసరపల్లి ఐటి పార్కు ప్రాంగణంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరు కానున్నారు. 12వ తేదీ ఉదయం 8.20 గం.లకు ఢిల్లీ నుండి విమానంలో బయలుదేరి ఉ.10.40.గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10.55 -మిగతా 2 లో





## సీఎం రేవంత్‌కు అందని ఆహ్వానం

- కాంగ్రెస్ సిఎం కావడం వల్లనే దూరం పెట్టినట్లు సమాచారం

తరంగాలు-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న వేళ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందలేదు. కేవలం ఎన్‌డిఎ మిత్రులకు, సిఎంలకు మాత్రమే ఆహ్వానాలు అందినట్లు సమాచారం. ఈ క్రమంలో కాంగ్రెస్ సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డికి ఆహ్వానం పంపలేదు. అందుకే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అహ్వానం అందలేదు. మొదటి నుండి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్నా రేవంత్ రెడ్డి టీడీపీలోనే ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పని చేశారు. అనంతరం రాజకీయ అనివార్యతతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2023 డిసెంబర్‌లో రేవంత్ రెడ్డి సీఎం కాగానే చంద్రబాబు పోన్ చేసి అభినందించారు. అనంతరం జరిగిన ఏపీ ఎన్నికల్లో -మిగతా 2 లో




## ఎన్‌డిఎ మంత్రివర్గం 'పరివార్ మండల్'

- వారసులకే మంత్రిపదవుల్లో పెద్దపీట
- పలువురి పేర్లు ప్రస్తావిస్తూ రాహుల్ విమర్శలు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఆనువంశిక రాజకీయాలపై మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం తూర్పారబట్టారు. ఎన్‌డిఎ మంత్రివర్గాన్ని 'పరివార్ మండల్' అని ఆయన అభివర్ణించారు. మోడీ 3.0 ప్రభుత్వంలో పలువురు మంత్రులు రాజకీయ కుటుంబాల నుంచి వచ్చినవారేనని రాహుల్ పేర్కొన్నారు. 'తరాల పోరాట సంప్రదాయాన్ని, సేవను, త్యాగాన్ని ఆశ్రితపక్షపాతంగా పేర్కొనేవారు తమ 'సర్కారీ పరివార్'కు అధికార విల్లును పంచిపెడుతున్నారు' అని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 'మాటలు, చేతలకు మధ్య ఈ తేడా పేరు నరేంద్ర మోడీ' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎన్‌డిఎ 'పరివార్ మండల్'లో భాగంగా మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుమారుడు హెచ్‌డి కుమారస్వామి, మాజీ కేంద్ర మంత్రి -మిగతా 2 లో




## నేడు టెట్ ఫలితాల విడుదల

అధికారిక వెబ్‌సైట్లో పెట్టనున్న విద్యాశాఖ

హైదరాబాద్, తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలు జూన్ 12న బుధవారం విడుదల కానున్నాయి. టీచర్ పోస్టుల కోసం ఎదరుచూస్తున్న అభ్యర్థులు టెట్ ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టెట్ రాసిన అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ నుంచి -మిగతా 2 లో

# నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు

- దానికున్న ప్రతిష్టను దెబ్బతీయడమే అవుతుంది
- నీట్ అక్రమాలపై పిటిషన్‌ను విచారించిన సుప్రీం
- విచారణను జూలై 8కి వాయిదా వేసిన ధర్మాసనం




తరంగాలు-న్యూఢిల్లీ,

వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ పక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని -మిగతా 2 లో



## జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్

-ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు

అమరావతి, జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్ కల్యాణ్ ఎన్నికయ్యారు. మంగళవారంఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు. -మిగతా 2 లో

-మిగతా

# నేటి చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక

(మొదటి తరువాయి)

గం.లకు అక్కడ నుంచి ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉ.11 నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గం.లకు విమానంలో భువనేశ్వర్ బయల్దేరి వెళ్తారు. మోదీ పర్యటన నేపథ్యంలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. కాగా సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో పాటు, హోం మంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. సాధారణంగా ఏదైనా కార్యక్రమానికి మోదీ, అమిత్‌షాల్లో ఒకరు మాత్రమే హాజరు అవుతుంటారు. కానీ దీనికి మాత్రం ఇద్దరూ వస్తున్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ అధినేత ప్రాధాన్యానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు. మరి కొందరు కేంద్ర మంత్రులు, పొరుగు రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి కొందరు మంత్రులతో ఒక సౌహార్ద ప్రతినిధి బృందం హాజరవు తోంది. పోయినసారి జగన్మోహన రెడ్డి ప్రమాణ స్వీకారానికి అప్పటి



తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్ హాజరయ్యారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానాలను ఎన్డీయే కూటమి సీఎంలకే పరిమితం చేయడంతో పొరుగు రాష్ట్రా ముఖ్యమంత్రులు రావడం లేదు. ఈ క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌కు కూడా ఆహ్వానం పంపకపోవచ్చని తెలుస్తోంది. ప్రమాణస్వీకార వేదికను బాగా విశాలంగా ఏర్పాటు చేస్తున్నారు. సుమారు ఏభై వేల మంది కూర్చోవడానికి వీలుగా మైదానంలో కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతకు మించి వచ్చిన వారు ప్రాంగణం బయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారి కోసం ప్రాంగణం బయట డిజిటల్ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో వస్తున్న స్పందనను బట్టి ఈ సభకు సుమారుగా లక్ష నుంచి లక్షన్నర మంది హాజరు కావచ్చునని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పది వేల వాహనాలు రావచ్చునన్న లెక్కతో వాటికి సరిపోను పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక అతిథులుగా జగన్ బాధితులు హాజరవుతున్నారు. జగన్ ప్రభుత్వంలో వేర్వేరు కారణాలతో బాధితులుగా మారిన 112 మందిని గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపించారు. కర్నూలు జిల్లాలో పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబంతో సహా సామూహికంగా ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం బంధువులను ఈ కార్యక్రమం కోసం పిలిచారు. అలాగే, ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసిన దళిత డ్రైవరు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులకు ఆహ్వానం అందింది. కరోనా సమయంలో మాస్కులు అడిగిన నర్సీపట్నం డాక్టర్ సుధాకర్‌ను వేధించి ఆయన చావుకు సర్కార్ కారణమైంది.

# సీఎం రేవంత్‌కు అందని ఆహ్వానం

(మొదటి తరువాయి)

చంద్రబాబు ఘన విజయం సాదించారు. తాజాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర వాతావరణం ఉండాలని, విభజన చట్టాలను స్నేహపూర్వక వాతవరణం అమలు చేసుకోవాలని ఇరువురు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాలతో తాజాగా ఏపీలో జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ రెడ్డి హాజరవుతారని అందరు అనుకున్నారు. కానీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇప్పటి వరకు ఎలాంటి అహ్వానం అందలేదని తెలుస్తోంది. దీంతో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రేవంత్ రెడ్డి హజరు కావడం లేదని సమాచారం. సాధారణంగా ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారాలకు పక్క రాష్ట్రాల సీఎంలను పిలవడం అనావాయితీ. గతంలో ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు తెలంగాణ సీఎంగా ఉన్న కేసిఆర్ హజరయ్యారు. కానీ ఇప్పుడు తెలుగుదేశం ఎన్డీఏ లో కీలక భాగస్వామిగా ఉండటం,



తెలంగాణలో ఇండియా కూటిమిని లీడ్ చేస్తున్న కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, ఆహ్వానం ఇవ్వలేదని తెలుస్తోంది. ఇక అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి వస్తుండటంతో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, ఇండియా కూటమి నేతలు వేదికను పంచుకోవడం ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డికి ఏపీ సర్కార్ ఆహ్వానం పంపకపోవడానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు.

# నేడు టెట్ ఫలితాల విడుదల

(మొదటి తరువాయి)

డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో మే 20 నుంచి జూన 2 వరకు టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి సారిసగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించారు. టెట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 3న అధికారులు విడుదల చేశారు. దానిపై అభ్యంతరాలు స్వీకరించి తుది ఆన్సర్ కీని రూపొందించింది. జూన్ 12న ÷నైల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను వెల్లడించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి టెట్ పరీక్షలకు మొత్తం 2,86,381 దరఖాస్తు చేసుకోగా.. వారిలో పరీక్షలకు 2,36,487 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో పేపర్-1 పరీక్షకు మొత్తం 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా పేపర్-2 పరీక్షకు 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటంతో ఉపాధ్యాయ ఉద్యోగార్థులు టెట్ పరీక్షకు ప్రాధాన్యమిస్తారు. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది. కాబట్టి బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు టెట్ పరీక్షలో మంచి స్కోర్ సాధించేందుకు పోటీపడు తుంటారు. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు.

### నీట్ పరీక్ష రద్దు
# చేయడం కుదరదు

(మొదటి తరువాయి)

కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ -2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి



720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# నేటినుంచి స్కూళ్ల ప్రారంభం

(మొదటి తరువాయి)

కొత్తగూడెం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం విద్యతోపాటు ఇంగ్లీష్ మీడియం కూడా అందిస్తున్నాం. కళాశాల విద్యకూ పెద్దపీట వేస్తున్నాం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైంది. రూ.39వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం ప్రారంభించినా.. జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు నీటి సరఫరా అధ్వానంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకాన్ని పునరుద్ధరించి గిరిజన ప్రాంతాలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తాం. ధరణిపై కమిటీ నివేదిక త్వరలో రానుంది, అందులోని ఇబ్బందికర అంశాలను తొలగించి, పెండింగ్‌లో ఉన్న 2.55లక్షల దరఖాస్తులు పరిష్కరిస్తాం. విత్తనాలు అందుబాటులో లేవని బీఆర్‌ఎస్ ప్రచారం చేస్తోంది. మేలైన ఒకే రకం విత్తనాలపై ప్రచారం చేసి కృత్రిమ డిమాండ్ సృష్టిస్తూ రైతులను బీఆర్‌ఎస్ నేతలు ఆందోళనకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్‌ఉండదంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పవర్ కట్ అనే సమస్యే లేదు. ప్రభుత్వ స్థలాలను ఏ స్థాయి వ్యక్తులు కబ్జా చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు మూసుకొని ఉండదు' అని హెచ్చరించారు.

# విద్యుత్ కొనుగోళ్ల దర్యాప్తు

(మొదటి తరువాయి)

కొనుగోలుకు గత ప్రభుత్వం అనుసరించిన విధానంపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ అంశంలో కేసీఆర్, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ నరసింహారెడ్డి
పేర్కొన్నారు. వివరణ ఇచ్చేందుకు కేసీఆర్ జులై 30 వరకు సమయం అడిగారని చెప్పారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో.. పదేళ్లు సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించిన విషయాలపై.. మీ పాత్ర ఏంటో చెప్పాలంటూ పవర్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. 2024, జూన్ 30వ తేదీలోపు కేసీఆర్ సమాధానం ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది పవర్ కమిషన్. దీనిపై కేసీఆర్ బృందం స్పందించిందని.. జూలై 30వ తేదీలోపు సమాధానం ఇవ్వటానికి సమయం కావాలని కేసీఆర్ కోరినట్లు కమిషన్ వెల్లడించింది. జూన్ 30వ తేదీలోపు సమాధానం చెప్పాలని కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ ఇచ్చే సమాధానం సంతృప్తిగా లేకపోతే ప్రత్యక్ష విచారణకు పిలుస్తామని కమిషన్ వివరించింది. జూన్ 30వ తేదీలోపు లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సి ఉంది కేసీఆర్.. ఆ సమాధానంపై కమిషన్ సంతృప్తి చెందకపోతే.. నేరుగా విచారణకు కేసీఆర్ హాజరుకావాల్సి ఉంటుంది . భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్ ఘడ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా కేసీఆర్ పాత్రపై ఉన్న అనుమానాలు, లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

### ఎన్‌డిఎ మంత్రివర్గం
# 'పరివార్ మండల్'

(మొదటి తరువాయి)

మాధవరావు సింధియా కుమారుడు జోతిరాదిత్య సింధియా, అరుణాచల్ ప్రదేశ్ తొలి ప్రో టెమ్ స్పీకర్ రించిన్ ఖరు కుమారుడు కిరణ్ రిజిజు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే కుమార్తె రక్షా ఖడ్సే, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ మనుమడు జయంత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్, మాజీ ఎంపి, మధ్య ప్రదేశ్ మంత్రి జయశ్రీ బెనర్జీ అల్లుడు జెపి నడ్డా పేర్లను రాహుల్ తన పోస్ట్‌లో ప్రస్తావించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ కుమారుడు రామ్ నాథ్ ఠాకూర్, మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు కుమారుడు రామ్ మోహన్ నాయుడు, మాజీ ఎంపి జితేంద్ర ప్రసాద కుమారుడు జితిన్ ప్రసాద, హర్యానా మాజీ ముఖ్యమంత్రి రావు బీరేంద్ర సింగ్ కుమారుడు రావు ఇందర్జీత్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి వేద్ ప్రకాశ్ గోయల్ కుమారుడు పీయూష్ గోయల్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియంత్ సింగ్ మనుమడు రవ్‌నీత్ సింగ్ బిట్టు, అప్నా దళ్ వ్యవస్థాపకుడు సోనేలాల్ పటేల్ కుమార్తె అనుప్రియా పటేల్, ఉత్తర ప్రదేశ మాజీ మంత్రి మహారాజ్ ఆనంద్ సింగ్ కుమారుడు కీర్తి వర్ధమాన్

# జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)

తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్‌ను ప్రతిపాదించారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా బలపరిచారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 164 సీట్లు సాధించిన విషయం తెలిసిందే. కూటమిలో భాగమైన జనసేన 21 సీట్లు గెలుచుకుంది. అయితే ఈ నెల 12వ తేదీన ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబుతో పాటు మరికొంతమంది కూటమి ఎమ్మెల్యేలు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. జనసేన నుంచి 4 మంత్రి పదవులను అడుగుతారని తెలుస్తోంది. పవన్‌కు డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు సమాచారం. తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు సైతం మంత్రి పదవి దక్కనుందని టాక్. అయితే సోషల్ మీడియాలో మరో రెండు పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. వాటిలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్‌లను మంత్రులుగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. జనసేన కేంద్ర కార్యాలయంలో సోమవారం పవన్ కళ్యాణ్ కీలక నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ చర్చించారు. మంత్రి వర్గంలో పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌తో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరనే దానిపైనా చర్చించినట్టుగా తెలుస్తోంది.

## అరాచకపు అవిశ్వాసం : సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి




**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని సింగిల్ విండో బ్యాంక్ లో మంగళవారం రోజు సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆరాచకమైనది,అక్రమమైనది అని అన్నారు. సహకార సంఘం చట్ట ప్రకారం మూడు సార్లు బ్యాంక్ సమావేశానికి హాజరుకానీ డైరెక్టర్లను తొలగించే అధికారం చైర్మన్,సహకార సంఘనికి ఉంటుంది అన్నారు.అందులో భాగంగానే సంఘా డైరెక్టర్లు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లు, మూడు సార్లు సమావేశానికి హాజరుకాకపోవడంతో వారిపై అనర్హత వేటు వేయడం జరిగిందన్నారు.అయినప్పటికీ నాపై అవిశ్వాసం తీర్మాన నోటీస్ కాపీలో వారి సంతకాలు చెల్లవు అని జూన్ నెల 18వ తేదీ వరకు స్టే విధించిన ట్రిబ్యునల్ కోర్టు కాపీని డిసిఓకి అందించినప్పటికి ఇచ్చిన తీర్పు ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం సరికాదు అన్నారు. మంగళవారం రోజు డిసిఓ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ గా వ్యవహరిస్తూ నేను కూడా కోర్టులో చూసుకుంటానని నన్నే బెదిరిస్తూ మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. చట్ట ప్రకారం కాకుండా,సహకార సంఘం చట్ట నియమ,నిబంధనలకు విరుద్ధంగా జూన్ నెల 18 వ తేదీ వరకు స్టే విధించినప్పటికీ అధికార దాహంతో నిర్వహించిన ఈ సమావేశం చెల్లదని అన్నారు.

## తిమ్మాపూరం గ్రామంలో బిపి శుగర్ పరీక్షలు నిర్వహించిన ఎఎన్ఎం బృందం



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజు ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎఎన్ఎం పరకాల మమత ఆధ్వర్యంలో గ్రామంలో బిపి మరియు శుగర్ పరీక్షలు నిర్వహించి బిపి శుగర్ ఉన్న వారికి మందులను అందించి పలుసూచనలు ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పరకాల మమత, ఆశవర్కర్ రజిత,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో బడిబాట ప్రచారం

**-ప్రధానోపాధ్యాయుడు - అచ్చ సుదర్శన్**



**తరంగాలు /నడికూడ:**
నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం రోజున చేపట్టారు. తన మోటార్ సైకిల్ పై మైక్ ను కట్టుకొని చర్లపల్లి గ్రామంలో వీధి ,వీధి తిరుగుతూ, ఇంటింటికి పోయి విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రత్యేకతలను మరియు ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తున్న తెలియజేస్తున్నటువంటి పాటలను తల్లిదండ్రులకు వినిపిస్తూ వారిని ఆకర్షించుకోవడమే కాకుండా విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగింది.

# సత్తుపల్లి ఆర్టీసీ సేవలు అభినందనీయం

**-మజ్జిగ ముగింపు సభలో రూరల్ సీఐ వెంకటేష**
**-దాతలకు సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు**




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి**
ప్రయాణికులకు సత్తుపల్లి ఆర్ టి సి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తుపల్లి రూరల్ సీఐ వెంకటేష్ అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు వేసవిలో ప్రయాణికులకు 70 రోజులపాటు దాతల సహకారంతో అందించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రయాణికుల ఆరోగ్యమే ముఖ్యమని భావించి వేసవిలో 70 రోజులపాటు కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ, ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్ అందించడం చాలా గొప్ప విషయమని డిపో మేనేజర్ యు రాజలక్ష్మి సేవలు మరువలేనివి అని అన్నారు. ఏ కార్యక్రమాన్ని కల్లూరులో ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన దాతలు ముందుకు వచ్చి విజయవంతం చేయడం చాలా ఆనందకరంగా ఉందని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. దాతలు అందిస్తున్న సహకారం సత్తుపల్లి డిపో మరువలేనిది అని ఆమె పేర్కొన్నారు. మూడు నెలలపాటు కూలింగ్ మినరల్ వాటర్ అందించిన ఆళ్లకుంట నరసింహారావు ను దుస్సాలుతో ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావును లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. 70 రోజులు పాటు నిర్విరామంగా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన దాతల సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్లూరు బస్టాండులో ప్రతి వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా మజ్జిగ పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్న సత్తుపల్లి డిపో అధికారులను, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి. చంద్రరావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు లు ఈ సందర్భంగా అభినందించారు. చివరి రోజు కల్లూరు గ్రామపంచాయతీ వారు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, పంచాయతీ అధికారి, ఎల్ డి సి శామ్యూల్, నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, ధారారంగా, ఉస్మాన్, త్రినాధ్, రాము యాదవ్, రుక్మిణి, దామాల సురేష్, బైర్ల కాంతారావు, దార్ల నరసింహారావు, ఆర్ఎంపి వైద్యులు రాజు, కిషోర్, లైన్స్ క్లబ్ చలువాది. నగేష్, నాగేంద్రబాబు. తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా భూములు బయటకు తీస్తాం

**-సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి**




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**
ప్రభుత్వ భూములు కబ్జా జరిగితే ఎవ్వరిని ఉపేక్షించేది లేదనీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కబ్జాదారులకు వార్నింగ్ ఇచ్చారు.సత్తుపల్లి పట్టణం వైశ్యకాంతల చెరువు, తామర చెరువు, గాడుదుల వాగుల చెరువు, ను అధికారులు తో కలిసి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధికారులతో కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. వేశ్యకాంతల చెరువు మెరక తూమును రిపేరు చేయవలసిందిగా రైతులు కోరగా వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అనంతరం చెరువు మొత్తం పరిశీలిస్తూ చెరువుల్లో మిగిలిన పూడికను కూడా తీసే అవకాశాన్ని కూడా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.వేశ్యకాంతల చెరువు కట్టమీద మరియు ఎన్టీఆర్ కెనాల్ కట్టమీద వర్షాకాలం ప్రారంభం కాగానే మొక్కలు నాటి సింగరేణి వారిచే సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు..అనంతరం ఎన్టీఆర్ కెనాల్ మీదుగా బేతుపల్లి చెరువు వరకు వెళ్లి కాలువను పరిశీలించారు.కాలవలో ఉన్న ముళ్ళకంపను శుభ్రం చేయవలసిందిగా ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు. అనంతరం గాడిదల వాగును పరిశీలించి వాగు ఆక్రమణ లో ఉండటం వలన వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది అవుతుంది అని ప్రజలు తెలియజేయగా ఆక్రమణలో ఉన్న వారిని తొలగించి వేశ్యకాంతల చెరువు వరకు గాడుదుల వాగు నుండి ఇబ్బంది లేకుండా నీరు వెళ్లే ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు.అనంతరం తామరచెరువు పరిశీలించారు. పోడు భూములను పరిశీలించారు.తామర చెరువు ఆయకట్టు రైతులు చెరువు తూములు పాడవడం వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతుందని చెరువు కాంట్రాక్టు నాసిరకమైన పనులు చేయడం వలన ఈ ఇబ్బంది వచ్చిందని ఎమ్మెల్యే కి తెలియజేశారు...చెరువు భూములు ను సర్వే చేపించి భూ ఆక్రమణ జరగకుండా సర్వే రాళ్లు వేపించి ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఏ పార్టీ వారైనా, ఎంతటి వారైనా సరే ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఉంటే వారిని ఉపేక్షించేది లేదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తిపై విద్యాశాఖ, ఇంజనీరింగ్, మండల సమాఖ్యలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి, బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని అన్నారు. గుర్తించిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పన, ఇంగ్లీష్ మీడియం బోధనపై అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొని అప్ గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల వయసున్న చిన్నారు లందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యా బోధన, పై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ మిగిలిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వారంలోగా పనులన్నీ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంఘాలే పనులు చేపట్టాలని, నిధుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్ సంబంధించిన పనులు చేపట్టాలని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నచోట పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అంగన్వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. పాఠశాలల పునఃప్రారంభం రోజున పాఠశాలలను అరటి, మామిడి ఆకులతో అలంకరణ చేయాలని, పండుగ వాతావరణం స్ఫూరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రవేశం, ఆవరణలో వీధిదీపాల ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జడ్పి సీఈఓ ఎస్. వినోద్, డీఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, డిఐఇఓ రవిబాబు, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, బి.సి. వెల్ఫేర్ అధికారి జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి.విజయలక్ష్మి, పంచాయతీరాజ్,మునిసిపల్, ఆర్ అండ్ బి ఇఇ లు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

## చల్లా పరామర్శ..



**తరంగాలు /ఆత్మకూరు:**
ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపాని రవీందర్ తల్లి పాపాని లలిత కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది. మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లలిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా నిలుస్తా తాండ్ర వినోద్ రావు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
బీజేపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కమల వికాసం కోసం అహరహం శ్రమిస్తానని పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. బీజేపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఖమ్మం ప్రజలతో ఉండి ఎప్పటికి వారికి సేవ చేయాలని తాను వచ్చానని, ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా అనునిత్యం వారితో మమేకమై ఉంటానని చెప్పారు. డబ్బు ప్రభావం ఎక్కువగా ఉన్నా, ఖమ్మం ప్రజలు 1.18 లక్షల ఓట్లు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా కృషి చేస్తామని తెలియజేస్తూ కాంగ్రెస్ నుండ



పోటీ చేసి ఘన విజయం సాధించిన రామ సహాయం రఘురామి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు గత మూడు నెలలు గా నా వెన్నంటే ఉండి నా గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం, జన సేన, ఎం ఆర్ పీ ఎస్ క్యాడర్ కు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, సీనియర్ నాయకులు, గెంటెల విద్యాసాగర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి, దానియకుల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం






**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ , జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే , అడిషనల్ కలెక్టర్ (యల్.బి) గంగాధర్ , అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ , జిల్లా పరిషత్ సీఈవో ఎన్.శోభారాణి , జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్, జడ్పిటిసిలు, ఎంపీపీలు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడలో యం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మరియు కాల్వపల్లి గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా కుమార్తె కు మంజూరైన షాది ముబారక్ చెక్కు ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకోప్పులసైదులు,మిర్యాలగూడ ఎమ్మార్వో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి..



**తరంగాలు /నడికూడ:**
నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న చలుమల్ల సాంబరెడ్డి మృత దేహాన్ని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి హార్ధిక సహాయం అందించిన మొర్పిరాల గ్రామస్తులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ముప్పిడి మధు గత నెల మరణించటం జరిగింది నిరుపేద కుటుంబం కావటంతో, గ్రామంలోని ప్రజలు మరియు యువకులు తమ వంతు సహాయంగా 42000 రూపాయలు సహాయం చేయటం జరిగింది. ఇందులో గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ పంజలా స్వామి గౌడ్ యూత్ అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్ గౌడ్ మరియు యూత్ సభ్యులు బొంగు అంజయ్య గౌడ్ ఇంద్రపల్లి మహేష్ ముప్పిడి స్వామి ముప్పిడి మహేష్ ముప్పిడి రాజుకుమార్ గంగారాం సాయి అఖిల్ అనీల్ వర్ధన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ లింగమంతుల సౌడమ్మ తల్లి జాతర

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ లింగమంతుల సౌడమ్మ తల్లి జాతరకు కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బిఎల్ఆర్ ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు.. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జూన్15 న జరిగే బీసీల మహా ధర్నాను విజయవంతం చేయండి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
జూన్ 15 న ఇందిరాపార్కు దగ్గర తలపెట్టినమహా ధర్నా కార్యక్రమము బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో జరుగుమహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం,కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోచెప్పినందుకుకాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ



సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసంచేయాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి,చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికిసూచించారు.అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీ జనసభ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.ఇక ఈ నెల15 న ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ బీసీ కుల,సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి.ఈ కార్యక్రమంలోశ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అతికం లక్ష్మి నారాయణ గౌడ్,జిల్లా నాయకులు దేగల పాండు యాదవ్ రాచకొండ కృష్ణ యాదవ్ కొత్త రామ చందర్ నక్కల చిరంజీవి బాత్కఅశోక్ లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు.. గంజాయి పై ఉక్కుపాదం...

**మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు**

**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటు, మండలి ఎన్నికల అనంతర ఆకతాయిలను అదుపు, గంజాయి, గుట్కా విక్రయాలపై దృష్టి సారిస్తామన్నారు. గత కొన్ని రోజుల క్రితం మిర్యాలగూడ రోడ్లపై ఆకతాయిలు కొట్టుకోవడం వెనుక రౌడీ షీటర్లున్నారని గమణించామని వారిపై 3 కేసులు నమోదు చేశామని తెలిపారు.రౌడీ షీటర్ల పై ప్రత్యేక టీములతో శోధనా చేస్తున్నామని గంజాయి రవాణా చేసినా,అమ్మినా, సేవించినా వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని, కఠిన శిక్షలు పడేలా చేస్తామని ఆయన చెప్పారు. గంజాయి పై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న రౌడీ షీటర్లు గొడవలకు దిగితే పిడి



యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. పట్టణంలో రాత్రి 11 గంటల అనంతరం దుకాణాలు, హొటల్స్, టీ మూసి వేయాలని కోరనున్నట్లు తెలిపారు త్వరలోనేకళాశాలలు,పాఠశాల పునఃప్రారంభం,అవుతున్నాయని, ఈవ్ టీజింగ్,మహిళలను వేధించే వారిపై నిఘ పెట్టనున్నామని తెలిపారు. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాగానే ట్రాఫిక్ మెరుగుపరచడానికి, చర్యలు తీసుకుంటామని,దుకాణదారులు, తీసుకోవాలని ఫుట్ పాత దుకాణదారులు రోడ్డు పై రాకుండా హద్దులు పెడతామన్నారు. అదే విధంగా నార్కట్పల్లి-అద్దంకి, కోదాడ - జడ్చర్ల జాతీయరహదారులపై ప్రమాదాలు జరగకుండాఆక్సిడెంట్ జోన్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్స్, స్టికర్స్ అతికించి తగుజాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.పోలీస్ చట్టాన్ని, శాంతిభద్రతలను పకడ్బందీగాఅమలు పరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.సమావేశంలో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు జి.సుధాకర్, పి.నాగార్జున, కె.వీరబాబు, ఎస్ఐలు నగేష్. శీనునాయక్,రాంబాబు, శేఖర్, విజయ్ కుమార్, శోభన్‌బాబు, ఇరుగు రవికుమార్ తదితరులుపాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## దుప్పెల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-శంకర కంటి ఆసుపత్రి నానక్ వారి ఆధ్వర్యంలో.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి,గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ (శ్రీ కంచి కామకోటి మెడికల్,ట్రస్ట్ )మరియు జిల్లా అంతత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలోకంప్యూటర్ చే ఉచిత ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి దాదాపుగా వందమంది హాజరు కావడం జరిగింది.ఈ శిబిరంలో 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగింది. వీరికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని క్యాంపు నిర్వహకులు డాక్టర్ తవుటం ఉమామహేశ్వర్ తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీకళ,కోఆర్డినేటర్ బాలరాజు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్,కారోపర్ నీల రాజు, గ్రామ పెద్దలు మద్దెల గోపి,పాశం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రెండు రోజులు డిప్యూటి సీఎం బట్టి పర్యటన

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఫోకస్**
**-తుమ్మల, పొంగులేటితో కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**
**-12న పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ**
**-మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**-13న సీతరామ ప్రాజెక్టు పనుల పరిశీలన**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 12, 13న మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సాగునీటి ప్రాజెక్టుల పనుల పరిశీలన, అధికారులతో సమీక్షతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాలనపై ప్రత్యేక దృష్టి సారించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ఇప్పటికే సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో కలిసి పలు మార్లు



రాష్ట్ర సచివాలయంలో సమీక్షలు నిర్వహించారు. కాగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాజెక్టును ఈ నెల 13న మంత్రులతో కలిసి సందర్శిస్తారు. అధికారులు కాగితాల్లో చూపించిన పురోగతి, వాస్తవ స్థితిని పరిశీలించిన ఆనంతరం అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి దశ దిశ నిర్దేశం చేయనున్నారు. పట్టువదలని విక్రమార్కుడిగా ఇందిరా, రాజీవ్ సాగర్ (సీతరామ) ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భట్టి చాల పట్టుదలతో ముందుకు సాగుతున్న నేపత్యంలో అధికారులు సైతం ఇందుకు తగ్గట్టుగా మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశారు. పర్యటన సాగుతుందిలా% రెండు రోజుల పాటు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇలా పర్యటిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఆతరువాత ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో శాఖల వారీగా సమీక్ష చేస్తారు. మధ్యాహ్నం 3 30 గంటలకు మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం-పుట్టకోట, పాతర్లపాడు- గోవిందపురం గ్రామాల మధ్యన పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 13న ఖమ్మం నుంచి ఉదయం 8.30 గంటలకు సీతరామ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ఉదయం 10గంటలకు దుమ్ముగూడెంకు చేరుకొని సీతరామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. సీతరామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ రెగ్యూలేటర్, ఆశ్వారావుపేట మండలం బిజి కొత్తూర్లోని పంప్ హౌజ్, కెనాల్, ముల్కలపల్లి మండలం పంప్ హౌజ్-2, కమలపురం మండలం పూసుగూడెం లోని పంప్ హౌజ్-3, కెనాల్స్ పనులను పరిశీలిస్తారు. అలాగే కమలపురం వయా పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడు మీదుగా ఎన్మార్ లింక్ కెనాల్ పనులను తనిఖీ చేయనున్నారు.

# నల్లగొండ జైల్లో తెలంగాణ నినాదాలు మోగించిన వలిగొండ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని నిజం చేస్తూతెలంగాణ రాష్ట్ర పోరాటంలో ముందుండి పోరాడిన ఉద్యమ యోధుడు ఆనాడు సమైక్య పోలీసులను ఎదిరించి అనేకసార్లు లాటి చార్జీలుభాష్పవాయువు పోలీసుల లాఠీ దెబ్బలకు ఎదురు నిలిచి సవాలు చేస్తూ నల్లగొండ జిల్లా జైల్లో తెలంగాణ రాష్ట్రం కోసం 28 రోజులు జైలు జీవితం గడిపిన వలిగొండఉద్యమకారుడు ఉద్యమ యోధుడు సంఘశెట్టిక్రిస్టఫర్,చరిత్ర లోకి వెళితే ఆయన వలిగొండలో తెలంగాణ ఉద్యమ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ నినాదాన్ని మండల వ్యాప్తంగా విస్తరించి పెద్ద ఎత్తున ఆందోళనకార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఆనాటి సమైక్య పోలీసులకు చుక్కలు చూపించి నినాదాన్ని మోగించిన ఉద్యమ సాధకులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒకానొక దశలో ఆనాటి సమైక్య పాలకులు ఎట్టి పరిస్థితిలోక్రిస్టఫర్ లాంటి వ్యక్తులను కట్టడి చేయకపోతే ఉద్యమం ఆగదంటూ ఆలోచన చేసిన సమైక్య పోలీసులు ఆనాడు అతనిపై కుట్ర కేసు బనాయించి నల్లగొండ. జైల్లో నిర్బంధించడం జరిగింది అదే రోజు నకరికల్ ప్రస్తుత శాసనసభ్యులు వేముల వీరేశం డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలిసి నల్లగొండ



జిల్లా జైల్లో 28 రోజులు తెలంగాణ రాష్ట్రం కోసం జైలు జీవితాన్ని గడపవలసి వచ్చింది హైదరాబాదులో సకలజనుల సమ్మె ఉండగా ఒకరోజు ముందే క్రిస్టఫర్.ను. బైండోవర్ చేయడం జరిగింది వలిగొండ పోలీస్ స్టేషన్లో. అయినా బైండోవర్లు నన్ను ఏమి చేయలేవని ఒక రోజు ముందే బస్సులోహైదరాబాద్కు చేరుకొని అశోక్ నగర్ చౌరస్తా దగ్గర భారీ కేట్లు తొలగిస్తున్న సమయంలో అకస్మాత్తుగా స్పెషల్ పోలీస్ మీద పడి విపరీతంగా కొడుతున్న సమయంలో అతను చెయ్యి విరగడం జరిగింది అయినా మొక్కవోని ధైర్యంతో వలిగొండకు వచ్చి భూపాల్ రెడ్డి డాక్టర్ దగ్గర వచ్చి చెయ్యికి వైద్యం,చేయించుకోవడం జరిగింది.మరుసటి రోజు అన్ని దినపత్రికలలో నమస్తే తెలంగాణ దినపత్రికల్లో అప్పటి ఎమ్మెల్యే హరీష్ రావుతో సహా కోదండరామతో కలసి క్రిష్టపరును పోలీసులు కొట్టిన ఫోటో వైరల్ అయింది ఆ ఫోటో నేటికీ చెరపని జ్ఞాపకం గా మిగిలిపోయింది

ఒకానొక దశలో జైలులో క్రిస్టఫర్ బాధపడుతుంటే. ప్రస్తుత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్న క్రిస్టఫర్ ను దగ్గర తీసుకొని అన్నా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలు జీవితంగడుపుతున్నాము అంటే అదొక చరిత్ర మనకు దొరికింది సంతోషించాలి అవసరమైతే తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అయినా ఇద్దామని కిష్టపరుకు

ఆనాడు జైల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పిన మాటలు.ఆనాడు జైలులో ఉన్నప్పుడు కీర్తిశేషులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనపూరి రాములు క్రిస్టఫర్ ను చూడడానికి రెండుసార్లు మూలాఖత్ కు వచ్చి పలకరించి ధైర్యం చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికి కూడా వెనకాడని క్రిష్టఫర్, చరిత్రమరువలేనిది ,ప్రభుత్వం,ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి ,ఝూర?ండ్ రాష్ట్రంలోఉద్యమకారులనుగౌరవిస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో కూడాఉద్యమకారులనుగౌరవించాలని, ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎల్ వో సి చెక్ అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు/జనగామ:**

జఫర్గడ్ మండల కేంద్రంలోని తిడుగు గ్రామానికి చెందిన పులి యాకయ్య కాలు సమస్యతో బాధపడుతున్నాడు.నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం 1లక్షా 75వేల రూపాయల ఎల్ ఓ సి ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. బాధిత కుటుంబానికి సమస్య ఉందని తెలుసుకొని శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆ సమస్యను తెలియజేసిన కాంగ్రెస్ మండల నాయకులు శ్రీరాముల నవీన్,హరి ప్రసాద్ లతో పాటు బాధిత కుటుంబాన్ని ఆదుకున్న శాసనసభ్యులు కడియం శ్రీహరి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెడికల్ కాలేజీ ఔటసోర్సయింగ్ నియామకలలో అవకతవకలు.

**-విచారణ అధికారిణిగా ఉపాధి కల్పన అధికారిణి విజేత.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు యారో ఏజెన్సీ పై విచారణ ప్రారంభం ప్రభుత్వ వైద్య కళాశాళ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల మంజూరు అయిన (73) అవుట్సోర్సింగ్ నియామకాల లో అవుకతవుకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా ఉపాధి కల్పనా అధికారిని శ్రీమతి వేల్పుల విజేత నేడు విచారణ ప్రారంభించారు. జిల్లా వైద్య కళాశాల ను సందర్శించి ఎన్ని పోస్టులు మంజూరయ్యాయి , ఎందరు నమోదు చేసుకున్నారు, ఎందరు అర్హత సాధించారు మరియు ఎంతమంది ఉద్యోగాలు పొంది అక్కడ విధులు నిర్వహిస్తున్నారు అని తదితర వివరాల గురించి శ్రీ లక్ష్మణ రావు, ప్రిన్సిపల్ , జిల్లా వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం గారిని వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు . ఇట్టి విచారణను సత్వరమే పూర్తి చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ గారికి అందజేస్తానని తెలియజేశారు. ఇట్టి పోస్టులు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే నియామకం చేయాలని, ఎటువంటి పైకం అయినా తీసుకుని నియామకం చేశారని తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..





**తరంగాలు /సంగెం**

మండలంలోని మొండ్రాయి, నార్లవాయి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవలే వివిధ కారాణాలతో మృతిచెందిన దామెరుప్పుల సారయ్య,చల్లా రామక్క,రొట్టె లచ్చమ్మ,బండారి చంద్రకళ కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరు సారంగపాణి, ప్రజాప్రతినిధులు, మండల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం.

**-రాష్ట్ర రావెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి //**

ప్రజలంటేనే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గం లోని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మరియు పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు నియోజకవర్గంలోని శాసనసభ్యులను సంప్రదించి నియోజకవర్గంలోని సమస్యలను తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు, ఆసరా పింఛన్లు అందేలా చూడాలని, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామపంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా రిపేర్లు ఉంటే సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి విధులు నిర్వహిస్తున్నారని, తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 39 వేల కోట్లు ఖర్చు చేసిన గ్రామాలలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, మా ప్రభుత్వం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని, గిరిజన గ్రామాలలో నిర్మాణం చేపట్టే రోడ్లు ఫారెస్ట్ వారు అడ్డంకులు సృష్టిస్తే దానికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి అన్ని గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలని, భద్రాచలం కొత్తగూడెం డివిజన్లలో 30 శాతం కంటే ఎక్కువ నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు




త్వరగా పూర్తిచేసి పిల్లలకు ఇబ్బంది కలగకుండా పండుగ వాతావరణంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను సంప్రదించి పాఠశాలలను ప్రారంభోత్సవం చేయాలని, అదే రోజు పిల్లలకు బుక్స్, యూనిఫామ్ మిగతా మెటీరియల్ అందజేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజక వర్గంలోని గ్రామాలలో అమ్మ ఆదర్శ్ పాఠశాలలను పిల్లలకు మొదటి విడతగా తెలుగు లో విద్యాబోధన ప్రారంభించామని, రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి రాష్ట్రంలో 650 కోట్లు పైచిలుకు డబ్బులు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 80 శాతం వరకు పాఠశాలలు పూర్తయ్యాయని, వారం రోజుల్లో అన్ని పాఠశాలలు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి స్కూల్స్ తో పాటు కాలేజీల నిర్మాణం కూడా చేపట్టామని అన్నారు.ఎటువంటి అవతవకలు జరగకుండా ధరణి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని ధరణి ఆన్లైన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వస్తే తప్పనిసరిగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 45 వేల పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎలక్షన్ కోడ్ రాకముందే లక్ష వరకు క్లియర్ చేశామని, ఆ తర్వాత మిగిలిన దరఖాస్తులు కొత్తగా రైతులు సమర్పించిన దరఖాస్తులు కలుపుకొని రెండు లక్షల 55 వేలు పెండింగ్ లో ఉన్న వాటిని ధరణి లోపాలు సరిదిద్ది యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లో పరిష్కరిస్తామని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో ముఖ్యంగా చేతకొండ, రేగళ్ల ,పాల్వంచ లలో వేల ఎకరాలు భూములకు ఆన్లైన్ ప్రక్రియలలో సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వైద్యం పరంగా మారుమూల గిరిజన గ్రామాలలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా అంబులెన్సును అందుబాటులో ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది స్థానికంగా ఉండేలా సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రిమోట్ ఏరియాలలో నియోజకవర్గాలలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో, ఆర్డీవోలు జిల్లా అధికారులు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో సిబ్బంది అందరూ ఉండేలా చూడాలని ఏదైనా గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం అసంపూర్తిగా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో ఎక్కువ శాతం గిరిజన గ్రామాలలో త్రి ఫేస్ కరెంటు సరిగా లేదని దానికి సంబంధించిన సర్వే చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలని అలాగే వైరా నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజనులు నివసించే గ్రామాలు ఎక్కువగా ఉన్నందు న ఫారెస్ట్ వారు అడ్డంకి లేకుండా చేసి వ్యవసాయ భూములకు కరెంటు, బోర్లు వేయించాలని అన్నారు. జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఆగస్టు సెప్టెంబర్ మాసం వరకు ఎరువులు సిద్ధంగా ఉంచి రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికీ రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వ భూములు గానీ ప్రజలకు సంబంధించిన పట్టా భూములు గాని ఎవరైనా కబ్జా చేసినట్లు తన దృష్టికి వస్తే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీమతి ప్రియాంక అలా, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జెసి వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం డివిజన్ లోఅధికారుల చే పర్యటించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ తరంగాలు**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ నందు అధికారులచే కలిసి అక్కడ జరిగిన రైన్ వాటర్ పైప్ లైన్ పనులను మరియు కొత్తగా వేయబోయే రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి పై కాలనీలు అయిన సాయిరాం నగర్,శ్రీనివాస కాలనీల నుంచి వర్షపునీరు ఇట్టి కాలనీ మధ్యలో చేరి కాలనీలోకి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరిగేది.ఇప్పుడు నూతనంగా వర్షపునీరు పోవడానికి పైప్ లైన్స్ వేయడం జరిగింది అని తెలిపారు.అలాగే నూతన రోడ్డు మంజూరు కావడం జరిగింది అని,అట్టి రోడ్డు విషయంలో అధికారులు సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, అధికారులు రఫీ,ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

**- మొద్దు లచ్చి రెడ్డి**




**ఎల్బీనగర్ తరంగాలు**

జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పంకజ ని మర్యాదపూర్వకంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి.కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, పార్కు, కాలనీ సంక్షేమ సంఘం భవనాలు,వీధి దీపాలు ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ కు ఘనంగా సన్మానం.



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు:**

జగిత్యాల జిల్లా కలెక్టర్, లోక్ సభ ఎన్నికల అధికారి ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ బాషా ను తెలంగాణ కళాశాల కమిషనరేట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్లు, అధ్యాపకులు మంగళవారం తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. లోక్ సభ ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించినందుకు, కొలువాయిలో 100% ఓటింగ్ నమోదు చేసినందుకు అభినందనలతో కలెక్టర్ ను ఈమేరకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్స్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## చేతిపంపులుమరమ్మత్తులు చేయించిన గూడూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్



**గూడూరు తరంగాలు**

గూడూరు మండలం దామరవంచ గ్రామంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రతిప్ రెడ్డి ఆదేశాల మేరకు చేతిపంపులు మరమ్మత్తులు చేయించిన గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ ఈ కార్యక్రమంలో దామరవంచ కార్యదర్శి రాజ్జురుద్దీన్ గ్రామపంచాయతీ సిబ్బంది కిషన్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ పరిధిలో బెస్ట్ అవేలబుల్ స్కూల్ ను కేటాయించాలి.

**-జగిత్యాల ఎమ్మెల్యే కు మాదిగ యువజన సేవా సంఘం సభ్యుల వినతి**

**జగిత్యాల తరంగాలు**

జగిత్యాల పట్టణంలో బెస్ట్ అవేలబుల్ స్కూల్ ను కేటాయించక పోవడం, జగిత్యాల నుండి 15 కిమీ దూరంలో ఉన్న స్కూల్ లను కేటాయించడం వల్ల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని, జగిత్యాల పట్టణంలో బెస్ట్ అవేలబుల్ స్కూల్ లను కేటాయించడం వల్ల ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు మంగళవారం మాదిగ యువజన సేవా సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా ఎస్సీ వెల్ఫేర్



అధికారికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశంలో సైతం చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననీ ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువజన సేవా సంఘం 11వ వార్డు అధ్యక్షుడు బొల్లారపు మహేష్, చిర రెడ్డి, కేజీరామ్, వేల్పుల లక్ష్మణ్, సంకురి సతీష్, రాగుంట్ల రాజేష్, నక్క శంకర్, ఎలగుర్తి సతీష్, బొల్లారపు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా ఉచితవైద్య శిబిరాలు

**-మెడికవర్ ఆసుపత్రి ప్రధాన డాక్టర్ గుర్రం కిరణ్**

**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**

సామాజిక బాధ్యతగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నామని ఆసుపత్రి ప్రధానవైద్యులు గుర్రం కిరణ్ అన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిభిరం



నిర్వహించారు. ఈ శిభిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేశారు. ఆసుపత్రి గుండె వైద్యులు డాక్టర్ రామనాథం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు అందించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, ఉపాధ్యక్షులు మద్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, జాయింట్‌సెక్రటరీ మద్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

## టేస్ట్ టచ్ ప్రారంభోత్సవం చేసిన.. రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి




**ఎల్బీనగర్ తరంగాలు**
ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బాగ్యలత నందు శాంతినగర్ (కల్వంచ)లో నూతనంగా టేస్ట్ టచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి కల్పించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ వ్యాపారం అంచలంచలుగా ఎదగాలని, దినదిన అభివృద్ధి చెంది ఎల్బీనగర్ పరిసర ప్రాంతంలో మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యజమాని నలపరాజు రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాబు గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేట బీడీ కమీషన్ ఏజెంట్ పై ఫిర్యాదు.







**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు :**
జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండలం దేశాయిపేట గ్రామంలో జెపి టొబాకో కంపెనీకి చెందిన బీడీ బ్రాంచ్ నడుపుతున్న బీడీ టేకేదార్ (కమిషన్ ఏజెంట్) ఎం. సత్యం పై అదే బ్రాంచ్ కు చెందిన 44 మంది కార్మికులు తమ టేకేదార్ సత్యం కొత్త పిఎఫ్ నెంబర్ ఇవ్వడానికి తమ వద్ద నుండి 4500 తీసుకున్నాడని మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అయితే సదరు టేకేదార్ ప్రతినెల అదనంగా 1500 బీడీలు కార్డుపై ప్రతి ఒక కార్మికురాలు నుండి తీసుకుంటున్నాడని,అనారోగ్యం, వ్యవసాయ పనులు సహా ఇతర కారణాల వల్ల ఒకవేళ తాత్కాలికంగా బీడీలు చేయకుంటే 800 రూపాయలు బలవంతంగా తీసుకుంటున్నాడని అటు మేడిపల్లి జెపి టొబాకో కంపెనీ బీడీ యజమానికి కూడా ఆఫీస్ ముందు నిరసన తెలిపిన అనంతరం కార్మికులు ఫిర్యాదు చేశారు. గత వారం రోజుల నుండి బీడీ కార్మికులు బీడీలు చేయడం లేదని రాజీనామా చేయవలసిందిగా ఒత్తిడి చేస్తున్నాడని, బీడీలు తీసుకుంటున్న సమయంలో బీడీ కార్మికులపై అసభ్య పదజాలంతో దూషిస్తూ మానసిక హింస గురి చేస్తున్నాడని మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తూ మేనేజర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన జేపీ బీడీ సెంటర్ మేనేజర్ దీనిపై తగు చర్యలు తీసుకుంటానని బీడీ కార్మికులకు హామీ ఇచ్చినట్లు కార్మిక సంఘం నాయకులు విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్, బీడీ కార్మిక సంఘం నాయకులు శ్రీగాద దేవదాసు, మేడిపల్లి మండల అధ్యక్షులు మణుగూరు హనుమంతు, ఎద్దండి భూమయ్య , వెన్న మహేష్ ,పిట్టల నారాయణ ,ఎదులపురం గంగరాజం , అన్వేశ్ , బీడీ కార్మికులు బాలసాని లావణ్య , లాస్య , లావణ్య, రజిత, జ్యోతి, మౌనిక, అనసూర్య, రాజమణి, లావణ్య, లక్ష్మి, రాజదంగు,లావణ్య, రమ్య, సంయుక్త, శ్రీలత, శ్రీలత, జల, హేమశ్రీ, మంజుల,సమ్రిన్ బేగం, మాధురి, అంజలి, సుమలత, సునీత, గంగోత్రి, విమలత, లావణ్య, రాజగంగు, రజిత, లహరి,విమల, జల బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి ఎమ్ ఆర్ బకాయిలు చెల్లించాలి: జిల్లా కలెక్టర్







**జగిత్యాల తరంగాలు:**
నిర్దేశించిన గడువు తేది లోగా సి ఎమ్ ఆర్ బకాయిలు చెల్లించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. జగిత్యాల కలెక్టర్, అదనపు కలెక్టర్ రాం బాబు ల అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఫాల్ట్ రైస్ మిల్లర్స్, వానాకాలం 2023-24కి సంబందించిన సి ఎమ్ ఆర్ చెల్లింపులపై రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. సమావేశములో డిఫాల్ట్ రైస్ మిల్లర్స్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన గడువు తేది లోగా సి ఎమ్ ఆర్ బకాయిలు చెల్లించాలని లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకోనబడుతుందని హెచ్చరించారు.గత వానాకాలం 2023-24 బకాయి ఉన్న సి ఎమ్ ఆర్ చెల్లించుటకు ప్రభుత్వం సెప్టెంబర్ వరకు గడువు ఉన్నందున రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన గడువు తేదిలోగా సి ఎమ్ ఆర్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని అదేశించారు. పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారం వారి పరిధిలోని మిల్లుల నుండి సి ఎమ్ ఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్ సి ఐ , సి ఎమ్ ఆర్ అధికారులు గోడౌన్ లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని, సి డబ్ల్యూ సి గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమలిలను సమకూర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంకా సమావేశములో పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, రా, బాయిల్డ్ ప్రెసిడెంట్లు, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ చెక్కు అందజేసిన ఎస్పీ



**జగిత్యాలతరంగాలు**
జగిత్యాల జిల్లా కొడిమ్యల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జిల్లా ఎస్పీ శ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన 50,000/-రూపాయల చెక్కును ఎస్పీ దివంగత ఆంజనేయులు భార్యకు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.ద

## గృహ జ్యోతి పథకం వెంటనే పూర్తి గ అమలు చేయాలి

**-సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**



**రాజేంద్ర నగర్ తరంగాలు**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో 6 గ్యారంటీలను కొన్ని అమలు చేయడం జరిగింది ప్రధానమైనటువంటి హామీలను అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే గృహజ్యోతి పథకం అమలు చేస్తామని చెప్పడం జరిగింది. గృహ జ్యోతి పథకం క్రింద వినియోగదారులకు 200 యూనిట్లు వరకు వచ్చే బిల్లులు జీరో క్రింద బిల్లులు అమలు చేయాలి అన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రేటర్ పరిధిలో వచ్చే అని డివిజన్లో కూడా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధాప్య పింఛన్లు 4వేలు, మహిళలకు 2500/-లు , గ్యాస్ సిలిండర్ 500/-లకే, ఇంకా అనేకమైనటువంటి హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేయకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు:- %జు%.నిరంజన్ గౌడ్, జి.సత్యం పాల్గొన్నారు.

## జన సైనికుల పాదయాత్ర

**- పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలుపుతో అభిమానుల పాదయాత్ర**
**- ఏడుపాయల వన దుర్గ మాతకి ముక్కు చెల్లింపు**




**చిలిపిచెడ్ తరంగాలు**
టాలీవుడ్ స్టార్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పది సంవత్సరాల నిరీక్షణ తర్వాత పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం బండపోతుగల్ గ్రామానికి చెందిన పవర్ స్టార్ అభిమానులు వారి అభిమానం చాటుకున్నారు. బండాపోతుగల్ జనసైనికులు ఈ నెల నాలుగో తారీకునా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో వెలుబడిన ఫలితాలకు గాను జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురంలో భారీ మెజార్టీతో(70,279) గెలుపొందిన సందర్భంగా చిలిపిచెడు మండలం బండాపోతుగల్ గ్రామం నుండి పాపన్నపేట మండలంలో కొలువుదీరిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకోవడానికి పాదయాత్రగా బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో గెలుపొందడం మరియు పూర్తి సీట్లలో గెలుపు కైవసం చేసుకున్నందుకు చాల సంతోషంగా ఉంది.వారి గెలుపుకై మొక్కుబడిని చెల్లించుకోవడానికి పాదయాత్ర మొదలు పెట్టాము అన్నారు.వీరిలో నర్సింలు,పెంటయ్య,అంజి,కృష్ణ,సతీష్,శివ,బాలు,మల్లేశం పాదయాత్రలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

**తరంగాలు-గంభీరావుపేట**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి గారు ఈరోజు వాళ్లు పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మేడం గారు మాట్లాడుతూ గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్ లైన్ దోస్తు లో మొదటి ప్రాధాన్యత గా తీసుకొని



గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరెందుకు సుముఖత చూపి ఇక్కడి సౌకర్యాలను వినియోగించుకోవాలని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు మరియు బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# సరిపోదా శనివారం' నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చే టైం ఫిక్స్

హాయ్ నాన్న' వంటి సూపర్ హిట్ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరో నాని నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' . నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుండగా.. ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ గరమ్ గరమ్ సాంగ్‌ను జూన్ 15 శనివారం రోజున విడుదల చేయనున్నట్లు తెలిపారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# నా కెరీర్‌లో బెస్ట్ మూవీ

## భారతీయుడు-2లో రోల్‌పై రకుల్

కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'భారతీయుడు 2'. వీళ్లిద్దరి కాంబినేషన్‌లోనే వచ్చిన హిట్ సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన పాత్ర గురించి తెలిపారు. 'నా కెరీర్‌లోనే 'ఇండియన్-2' బెస్ట్ సినిమా అవుతుంది. ఇందులో నా పాత్ర అంత గొప్పగా ఉంటుంది. నా నిజ జీవితానికి దగ్గర పోలిక ఉంది. ఎంతో ఆత్మవిశ్వాసం ఉన్న మహిళగా కనిపిస్తాను. ఇప్పటి వరకు ఇలాంటి పాత్రలో నటించలేదు. ఈ సినిమా షూటింగ్ మొత్తం గొప్ప అనుభూతినిచ్చింది. శంకర్ వంటి అగ్ర దర్శకులతో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా విశేషాలను మీతో పంచుకోవాలని చాలా ఆసక్తిగా ఉంది. దానికి ఇంకా సమయం పడుతుంది' అని తెలిపారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 12న విడుదల కానుంది. 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది 'భారతీయుడు'. సేనాపతి పాత్రలో కమల్ ఆహార్యం, నటన

ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. ఇది విడుదలైన వెంటనే మూడో భాగానికి సంబంధించిన నిర్మాణాంతర పనుల్ని మొదలు పెట్టనున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో కమల్ హాసన్‌తో పాటు సిద్దార్థ్, కాజల్ అగర్వాల్, ప్రియా భవానీ శంకర్, ఎస్‌జే సూర్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మనీషా కొయిరాల కూడా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. శంకర్‌తో ఆమె దిగిన ఫొటో వైరల్ కావడంతో మనీషా కూడా అతిథిపాత్రలో నటించారని టాక్ వినిపిస్తోంది.

# ఒక్క సినిమాతో తెలుగు కుర్రాళ్ల మతిపోగొట్టిన హీరోయిన్..

సినీ రంగుల ప్రపంచంలో గుర్తింపు రావడం చాలా కష్టం. ఎన్నో కష్టాలు.. అడ్డంకులను దాటుకుని ఒక ఫేమ్ తెచ్చుకోవాలని ఎంతో మంది కలలు కంటారు. కానీ ఇక్కడ అందం, టాలెంట్ మాత్రమే కాదు..కాసింత అదృష్టాన్ని కూడా వెంట తెచ్చుకోవాల్సిందే. స్టార్ హీరోస్ విషయం పక్కన పెడితే హీరోయిన్స్ విషయంలో లక్ కచ్చితంగా ఉండాల్సిందే. ఒక్క సినిమాతోనే ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నా.. ఆ తర్వాత ఊహించని కారణాలతో ఇండస్ట్రీకి దూరమైపోతుంటారు. తొలి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న తారలు ఆ తర్వాత మాత్రం కంటికి కనిపించారు. అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. మలయాళంలో అనేక చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ.. తెలుగులో మాత్రం ఒకే ఒక్క సినిమాతో క్లిక్ అయ్యింది. అందం, అభినయంతో ఒకప్పుడు తెలుగు కుర్రాళ్లను కట్టిపడేసింది. ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీగా ఉంటుందనుకున్న హీరోయిన్ జీవితం ఊహించని మలుపులు తిప్పింది. కిడ్నాప్, లైంగిక దాడి ఆమె కెరీర్?ను నాశనం చేశాయి. జీవితంలో జరిగిన చేదు ఘటనల తర్వాత కొన్నేళ్లు ఇండస్ట్రీకి దూరమైన ఈ హీరోయిన్ ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో గుర్తుపట్టారా..? తను మరెవరో కాదు.. టాలీవుడ్ హీరోయిన్ భావన మలయాళంలో అనేక చిత్రాల్లో నటించిన భావన.. తెలుగులో ఒంటరి, మహాత్మ, జగడం, పగ, హీరో వంటి చిత్రాల్లో నటించింది. టాలెంటెడ్ హీరో శ్రీకాంత్ సరసన నటించిన మహాత్మ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో భావనకు మంచి గుర్తింపు వచ్చింది. ఇందులో ఈ బ్యూటీ సహజ నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలు అంతగా క్లిక్ కాలేదు. ఆ తర్వాత ఓ సినిమా షూటింగ్ పూర్తయ్యాక ఇంటికి వెళ్తున్న సమయంలో కొందరు దుండగులు భావను కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడ్డారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ కేసులో మలయాళీ నటుడు దిలీప్ ను నిందితుడిగా భావిస్తూ పోలీసులు అరెస్ట్ చేయగా.. కొన్నాళ్ల తర్వాత అతడు బెయిల్ పై బయటకు వచ్చార ఈ ఘటన పై అప్పట్లో భావన స్పందించలేదు. కొన్నాళ్లపాటు సైలెంట్ అయిన భావన.. 2018లో నిర్మాత నవీన్ ను పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరమైన భావన.. ఇటీవలే మలయాళంలో నడికార్ అనే సినిమాలో నటించింది. అలాగే పలు సినిమాల్లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం





# వైభవంగా అర్జున్ కూతురు వివాహం

యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం సోమవారం సోమవారం చెన్నైలోని అంజనాసుత శ్రీ యోగంజనేయస్వామి మందిరంలో వైభవంగా జరిగింది. కోలీవుడ్ స్టార్ కమెడియన్ తంబి రామయ్య కుమారుడు, నటుడు ఉమాపతితో ఇటీవల ఐశ్వర్య అర్జున్ నిశ్చితార్థం గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు వారి పెళ్లిని కూడా ఇరు కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా నిర్వహించారు. ఐశ్వర్య అర్జున్, ఉమాపతిల పెళ్లికి సంబంధించి.. జూన్ 7న హల్దీ కార్యక్రమంతో ఈ పెళ్లి వేడుక మొదలైంది. జూన్ 8 సంగీత్ కార్యక్రమం జరుపుకుని, జూన్ 10న ఉదయం సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా వివాహమహోత్సవం జరిగింది. కాగా, ఐశ్వర్య అర్జున్, ఉమాపతిల వెడ్డింగ్ రిసెప్షన్ జూన్ 14న చెన్నై లీలా ప్యాలెస్‌లో గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# అందాల ఆరబోస్తున్న సురేఖ వాణి కూతురు సుప్రిత

క్యారక్టర్ నటి సురేఖా వాణి కుమార్తె బండారు సుప్రిత సామాజిక మాధ్యమంలో చాలా చురుకుగా ఉంటోంది. బాలీవుడ్ హీరోయిన్లను అనుసరిస్తూ ఫోటోలకు పోజులిచ్చేస్తోంది. తన అందాలను ఆరబోస్తోంది. సుప్రిత సినిమాలు ఏమీ ఇంకా విడుదల కాలేదు కానీ ఆమె పేరు మాత్రం బాగా పాపులర్ అవుతోంది. సామజిక మాధ్యమాల్లో ఆమె పోస్టు చేసే ఫోటోలకి నెటిజన్స్ అప్పుడప్పుడూ ఫిదా అవుతూ వుంటారు, అలాగే వాటిపై కామెంట్స్ కూడా చేస్తూ వుంటారు. ఈమధ్య అద్దం ముందు నిలుచొని కొన్ని ఫోటోలు తీసుకున్న సుప్రిత అవి తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. వాటిపై నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ నువ్వు అచ్చం జాన్వీ కపూర్ లా వున్నావు అని చెప్పారు ఒకరు. హిందీ నటి జాన్వీ కపూర్ కూడా తన చాలా ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ అభిమానులతో ఎప్పుడూ టచ్ లో ఉంటూ ఉంటుంది. అయితే ఆమె హిందీ నటి, శ్రీదేవి కుమార్తె, ఇప్పుడు తెలుగులో ఎన్టీఆర్ పక్కన 'దేవర' సినిమాలో కథానాయకురాలిగా చేస్తోంది, అలాగే రామ్ చరణ్ పక్కన దర్శకుడు బుచ్చిబాబు సినిమాలో కూడా చేస్తోంది. అలంటి జాన్వీ కపూర్ ని సురేఖా వాణి కుమార్తె సుప్రిత ఫాలో అవుతోంది అన్నట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే జాన్వీ కపూర్ ఎలా అయితే మంచి గ్లామర్ ఫోటోలు పోస్టు చేస్తూ ఉంటుందో సురేఖ వాణి కుమార్తె కూడా అటువంటి ఫోటోలనే పోస్టు చేస్తూ ఉంటుంది. సుప్రిత ఇప్పుడు ఒక సినిమాలో కథానాయకురాలిగా కూడా అరంగేట్రం చేస్తోంది. అయితే ఆ సినిమా ఇంకా చిత్రీకరణ దశలోనే వుంది. సినిమా విడుదలవకముందే తన కేవలం ఫోటోల తోటే సుప్రిత ఇన్స్టాగ్రామ్ లో బాగా పాపులర్ అయిపోయింది అని అంటున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**